సమస్యలు పరిష్కరించాలని నారాయణ విద్యార్థుల ఆందోళన

నిరసన తెలుపుతున్న విద్యార్థులు

నరసాపురం: పట్టణంలోని నారాయణ స్కూల్ వద్ద విద్యార్థులు సోమవారం ఆందోళనకు దిగారు. ప్రిన్సిపల్ రాజేష్ వైఖరి, స్కూల్లో మౌలిక వసతులు లేకపోవడం, టీచర్ల కొరత నిరసిస్తూ విద్యార్థులు గేటుకు తాళం వేసి ధర్నా చేశారు. వీరి ఆందోళనకు సిపిఎం నాయకులు మచ్చా త్రిమూర్తులు సంఘీభావం తెలిపారు. దాదాపు రెండు గంటల పాటు విద్యార్థులు ఆందోళన చేయడంతో స్కూల్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. చివరికి పోలీసులు స్కూల్ వద్దకు చేరుకున్నారు. ప్రిన్సిపల్‌తో చర్చించారు. సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

ఆక్వాపై ట్రంప్ పిడుగు..!

రెండు రోజుల్లో కిలోకు రూ.30 నుంచి రూ.40 వరకూ తగ్గిన రొయ్య ధరలు

టన్నుకు రూ.40 వేలు నష్టం

మరోపక్క విద్యుత్ బిల్లుల భారంతో సతమతం

ఏడాదికి ఎకరాకు రూ.2 లక్షల వరకూ నష్టం

లబోదిబోమంటున్న రైతులు

ప్రజాశక్తి - భీమవరం

కొంతకాలంగా ఆక్వా సాగు పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. నాణ్యమైన సీడ్ దొరకకపోవడం, ఫీడ్, సీడ్ ధరలు విద్యుత్ ఛార్జీలు పెరిగిపోవడం, వైరస్ ప్రభావం, సాగు వ్యయం రెట్టింపు వంటి వాటితోపాటు రొయ్య ధరలు ఎగుమతిదారులు సిండికేటుగా తగ్గించడం, తూకాల్లో మోసం వంటి సమస్యలతో ఆక్వా రైతులు సతమతమవుతున్నారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ నుంచి దిగుమతులపై సుంకం పెంచడం పిడుగుపాటులా మారింది. ప్రతియేటా ఈ ప్రాంతంలో నాలుగు లక్షల టన్నుల రొయ్యలు ఉత్పత్తి అవుతున్నాయి. దీనిలో సుమారు 3.5 లక్షల టన్నుల వరకు విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. భారత్ నుంచి విదేశాలకు ఎగుమతి అవుతున్న మాంసాహార ఉత్పత్తుల్లో రొయ్యలది మూడో స్థానం. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతుల్లో రాష్ట్రంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాదే సింహభాగం. మొత్తంగా రూ.18 వేల కోట్ల వ్యాపారంలో విదేశీ లావాదేవీల వాటానే అధికంగా ఉంది. అమెరికా ప్రకటించిన 25 శాతం సుంకం పూర్తిస్థాయిలో అమలైతే తాము ఆక్వా సాగు చేపట్టలేమని ఆక్వా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పరిస్థితిని అర్థం చేసుకుని కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని రైతులపై సుంకాల భారం లేకుండా చేయాలని ఆక్వా రైతులు కోరుతున్నారు. విదేశీ ఎగుమతులను ప్రోత్సహించడానికి కేంద్రం రాయితీ ఇవ్వాలి, లేదా అమెరికాపై ఒత్తిడి చేసి సుంకం తగ్గించేలా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం ఎపిలో రొయ్యల సాగు చేస్తున్న రైతులు గడిచిన రెండు రోజుల నుంచి రొయ్య ధరలు తగ్గుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాతోపాటు తూర్పుగోదావరి, కృష్ణా, నెల్లూరు జిల్లాల రొయ్యల రైతులు బిక్కుబిక్కుమంటున్నారు. ఎందుకంటే ఒక్కసారిగా రొయ్యల ధరలు కిలో రూ.30 నుంచి రూ.40కి తగ్గిపోయాయి. ఇదే అదనుగా ప్రాసెసింగ్ యూనిట్లు, ఎక్స్‌పోర్ట్ ఏజెన్సీలు, మధ్యవర్తుల రొయ్యల కొనుగోలుకు రకరకాల మెలికలు పెడుతున్నారు.

టన్నుకు రూ.40 వేలు నష్టం

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 2.90 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు చేస్తున్నారు. దీనిలో సుమారు సుమారు 1.10 లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు ఉంది. ఈ సాగులో 98 శాతం అమెరికా, చైనా, దుబాయ్ వంటి దేశాలకు ఎగుమతి చేస్తుంటారు. ప్రస్తుతం ఆక్వారంగ పరిస్థితులు తలకిందులయ్యాయి. మూడు రోజుల కిందటి వరకు వంద కౌంట్ రొయ్యలు కిలో రూ.270 ఉంటే, ఇప్పుడు రూ.230గా ఉంది. 60 కౌంట్ ధర రూ.340 ఉండగా, తాజాగా రూ.210కి పడిపోయాయి. ప్రతి కౌంటింగ్‌కూ రూ.30 నుంచి రూ.40 తగ్గుదల నమోదైంది. దీన్నిబట్టి చూస్తే సాగుదారులు టన్నుకు రూ.40 వేల వరకు నష్టపోతున్నారు. పంట చేతికంది దశలో ఒక్కసారిగా ధరలు పడిపోవడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఈ పరిస్థితి ఎంతకాలం ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. అనుబంధ పరిశ్రమలపైనా ఈ ప్రభావం పడుతోంది. ఆక్వాను నమ్ముకుని ఏర్పడిన అనుబంధ రంగాలపైనా ఈ ఒడిదుడుకుల ప్రభావం తీవ్రంగా పడనుంది.

మడిసరుకు ధరలు తగ్గినప్పటికీ ఫీడ్, సీడ్ ధరలు అధికంగా ఉండడంతో సాగు వ్యయం విపరీతంగా పెరిగి గత ఆరు నెలల నుంచి ఆక్వా రైతులు కష్టనష్టాల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో ట్రంప్ నిర్ణయం ఆక్వా రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. రొయ్యల సాగులో వంద కౌంట్ రావడానికి రూ.230 నుంచి రూ.240 వరకు ఖర్చవుతోంది. అది కూడా చెరువులో వేసిన పిల్ల కనీసం 80 శాతం పెరిగితే ఈ ధరకు పెట్టుబడులు వస్తాయి. అయితే వంద కౌంట్ ధర ప్రస్తుతం రూ.200కు పడిపోయింది. ఈ నేపథ్యంలో ఎకరాకు ఏడాదికి రూ.2 లక్షల చొప్పున నష్టం వాటిల్లే దుస్థితి ఏర్పడింది. అయితే ఇది ఇక్కడితో ఆగుతుందా, లేక కొనసాగుతుందా అనే ఆందోళన రైతులను వెంటాడుతోంది.

మరోపక్క విద్యుత్ బిల్లుల మోత

రొయ్యల చెరువులకు సంబంధించి విద్యుత్ వినియోగం అధికంగా ఉంటుంది. గత ప్రభుత్వం ఆక్వా జోన్లు పేరుతో విద్యుత్ రాయితీని ఆక్వా జోన్లు వరకే పరిమితం చేసింది. ఆక్వా జోన్లు వెలుపల ఉన్నవారికి విద్యుత్ రాయితీ లేకపోవడంతో విద్యుత్ బిల్లుల చెల్లింపు పెనుభారంగా మారుతోంది. నెలకు రూ.లక్షల్లో విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఫీడ్ ధరలు కూడా రైతులకు తీవ్రభారంగా మారాయి. గతంలో కూటమి ప్రభుత్వం మేత ధరలు కిలోకు రూ.4 తగ్గించినా ధరలు ఇంకా భారంగానే ఉన్నాయి. మరోమారు కనీసం కిలోకు రూ.ఆరు మేర మేత ధరలు తగ్గించాలని ఆక్వా రైతులు కోరుతున్నారు.

విద్యుత్ సబ్సిడీ ఇస్తే ఊరట..

కెజిఎఫ్.సుబ్బరాజు, జిల్లా రొయ్య రైతుల సంక్షేమ సంఘం కార్యదర్శి

ప్రస్తుతం ఆక్వా సాగు ఒడిదుడుకుల మధ్య సాగుతోంది. రైతులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. సాగు వ్యయం విపరీతంగా పెరిగింది. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న సమయంలో ట్రంప్ సుంకం విధింపు కోలుకోలేని దెబ్బతీసింది. కేవలం రెండు రోజుల్లోనే కేజీకి రూ.40 వరకూ ధర పతనమైంది. ఆక్వా జోన్లతో సంబంధం లేకుండా విద్యుత్ రాయితీని రైతులందరికీ అమలు చేయాలి. నిలకడ లేని ధరలు, పెరుగుతున్న ఖర్చులతో సాగులో నష్టాలు ఎదురవుతున్నాయి. ఇటువంటి సమయంలో విద్యుత్ సబ్సిడీపై అందిస్తే సుంకాల నుంచి రైతులకు ఊరట లభిస్తోంది.

ప్రభుత్వం ఆదుకోకపోతే మరింత నష్టం..

కట్టా నరసింహస్వామి, ఆక్వా రైతు, వీరవాసరం

సీడ్, ఫీడ్ ధరలు అధికంగా ఉన్నాయి. విద్యుత్ బిల్లుల భారం మోయలేకపోతున్నాం. లక్షలాది రూపాయలు లీజులు చెల్లించలేకపోతున్నాం. ఫీడ్, సీడ్ నాణ్యత లేకపోవడంతో దిగుబడిపై ప్రభావం పడుతోంది. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోతున్నాం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలతో రొయ్యల ధరలు తీవ్రంగా పతనమయ్యాయి. టన్నుకు రూ.40 వేలు నష్టపోతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం ఆదుకోకపోతే మరింత నష్టపోవాల్సి వస్తుంది. రానున్న రోజుల్లో ఆక్వా రంగం కుదేలై నిర్వీర్యమయ్యే ప్రమాదం కూడా ఉంది.

విద్యుత్ ప్రయివేటీకరణలో భాగమే..
అదానీ స్మార్ట్ మీటర్ల బిగింపు

స్మార్ట్ మీటర్ల ఒప్పందం నాడు అవినీతి అని, నేడు ఎలా అమలు చేస్తారు

కూటమి ప్రభుత్వానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు సూటి ప్రశ్న

మాట్లాడుతున్న వి.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - తణుకు

విద్యుత్ రంగ ప్రయివేటీకరణలో భాగమే అదానీ స్మార్ట్ మీటర్లు బిగింపని, అదానీ స్మార్ట్ మీటర్లు ఒప్పందం నాడు అవినీతి అని చెప్పిన టిడిపి, నేడు అధికారంలోకి వచ్చాక ఎలా ఆ అవినీతిని సమర్థిస్తారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిపిఎం జిల్లా కమిటీ సమావేశం ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి.ప్రతాప్ అధ్యక్షతన సోమవారం స్థానిక అమరవీరుల భవనంలో జరిగింది. ముఖ్యఅతిథి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఒప్పందం చేసుకున్న అదానీ స్మార్ట్‌మీటర్లను తీవ్రంగా వ్యతిరేకించిన టిడిపి నేడు అధికారంలోకి వచ్చాక అదే ఒప్పందాన్ని ఎలా అమలు చేస్తున్నారని మండిపడ్డారు. స్మార్ట్ మీటర్లు ఒప్పందం అవినీతిమయం అని చెప్పిన టిడిపి నేడు అదే అవినీతి ఒప్పందాన్ని తాము ఎలా అమలు చేస్తున్నారో రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజలపై భారాలు వేసి అదానీ లాంటి సంపన్నులకు దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక ఛార్జీల పేరుతో విద్యుత్ భారాలు వేస్తున్నారని, స్మార్ట్ మీటర్లు బిగింపుతో ఆ భారాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రజల ఆమోదం లేకుండా స్మార్ట్‌మీటర్లు పెట్టబోమని, కేవలం సంస్థలు, వ్యాపారస్తులకు మాత్రమే పెడతామని చెప్పిన మంత్రి రవికుమార్ చిరువ్యాపారులు కూడా ప్రజలేనని గుర్తించాలన్నారు. నాడు ప్రతిపక్షంలో లోకేష్ చెప్పినట్లు ప్రజలందరూ స్మార్ట్ మీటర్లను బలవంతంగా బిగిస్తే బద్దలుకొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, రాష్ట్ర సీనియర్ నేత మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అర్జీలు నాణ్యతతో పరిష్కరించాలి : ఇన్‌ఛార్జి కలెక్టర్

సమస్యలు వింటున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

పిజిఆర్ఎస్ అర్జీలు నాణ్యతతో, నిర్ణీత గడువులోగా రీ ఓపెన్‌కు ఆస్కారం లేకుండా పరిష్కరించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఆయనతోపాటు డిఆర్ఒ మొగిలి వెంకటేశ్వర్లు, కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ, గ్రామ, వార్డు సచివాలయ అధికారి, వై.దోసిరెడ్డి, డ్వామా పీడీ డాక్టర్ కెసిహెచ్.అప్పారావు ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్కో సందర్భంలో ఫిర్యాదుల పరిష్కారానికి కొంత సమయం అవసరం ఉన్నప్పుడు సంబంధిత విషయాన్ని ఫిర్యాదుదారులతో అధికారులు మాట్లాడాలన్నారు. సమావేశంలో వయోవృద్ధుల ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

ఇన్‌ఛార్జి కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జాతీయ స్ఫూర్తి ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకలు నిర్వహించే కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్స్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేడుకల నిర్వహణకు వేదికను తగిన విధంగా అలంకరించి సిద్ధం చేయాలన్నారు. తాగునీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. దేశభక్తిని పెంపొందించేలా విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు వినూత్న తరహాలో అందరిని ఆకర్షించేలా నిర్వహించాలని డిఇఒను ఆదేశించారు. గ్రౌండ్‌లో ఎక్కడా ప్లాస్టిక్ వాడకం ఉండకూడదని, వాటర్ టిన్స్ ఏర్పాటు చేసి పేపర్ గ్లాసులు వినియోగించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు, శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా ఆయా శాఖలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డిఆర్ఒ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్‌డిఒ కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణరెడ్డి, సిపిఒ కె.శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పీడీ డాక్టర్ కెసిహెచ్.అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో కార్మిక చట్టాల అమలుకు చర్యలు తీసుకోవాలి

పరిశ్రమల్లో కార్మిక చట్టాల అమలుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మహిళా కార్మికుల హక్కులు, శ్రేయస్సును కాపాడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బాలలు పని ప్రదేశాల్లో కార్మికులుగా ఉండకూడదన్నారు. స్థానిక కలెక్టరేట్లో ప్రాన్ ప్రాసెసింగ్ యూనిట్ రైడింగ్ డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ సభ్యులు లేబర్, ఫిషరీస్, ఇండస్ట్రియల్, పొల్యూషన్, కంట్రోల్ బోర్డ్, ఎంపెడా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఫ్యాక్టరీల్లో పనిచేసే మహిళా కార్మికుల సంక్షేమానికి నిర్దేశించిన నిబంధనలను విధిగా పాటించాలన్నారు. ఫ్యాక్టరీల ప్రాంగణంలో మహిళా కార్మికులకు అనుకూలమైన, సౌకర్యవంతమైన పని వాతావరణాన్ని కల్పించాలన్నారు. పని గంటలు, పని పరిస్థితులు మెరుగ్గా ఉండాలన్నారు. వారికి కనీస వేతనం కల్పించాలని సూచించారు. మహిళలకు మరుగుదొడ్లు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రాన్ ప్రాసెసింగ్ యూనిట్స్‌ను పరిశీలించి నివేదికను అందజేయాలని కమిటీ సభ్యులను ఆదేశించారు.

కలెక్టరేట్‌లో బేబీ ఫీడింగ్ రూమ్ ప్రారంభం

తల్లిపాలు బిడ్డకు హక్కు అని రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టరేట్ పైఅంతస్తులో విసి సమావేశ మందిరం పక్కన సోమవారం బేబీ ఫీడింగ్ రూమ్ (చంటి బిడ్డలకు తల్లులు పాలు ఇచ్చు గది)ను జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయన ప్రారంభించారు.

రక్తదాన పక్షోత్సవ ప్రచార వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఈ నెల ఐదో తేదీ నుంచి 18వ తేదీ వరకు డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో రక్తదాన ప్రచార పక్షోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో రక్తదాన ప్రచార వాల్‌పోస్టర్‌ను ఇన్‌ఛార్జి కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు.

చేనేత వస్త్రాలు ఆదరించాలి

ప్రతిఒక్కరూ చేనేత వస్త్రాలను ఆదరించి, చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన చేనేత వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలను ఆయన సందర్శించారు.

సమతా భవనం ఆధునికీకరణకు కృషి

మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - పాలకొల్లు

సమతా మహిళా విజ్ఞాన కేంద్రం భవనం ఆధునికీకరణకు తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చారు. కేంద్రం తరపున ఇటీవల మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్, ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ మంత్రికి వినతిపత్రం ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన ఆయన సోమవారం ఆ కేంద్రాన్ని పరిశీలించారు. 30 సంవత్సరాల క్రితం దాతల సహకారంతో నిర్మించిన భవనం శిథిలావస్థకు చేరినందున భవనం బయట, లోపల ఫ్లోరింగ్ వేసి ప్రహరీ నిర్మిస్తామని మంత్రి చెప్పారు. నియోజకవర్గంలోని ఎందరో మహిళలకు ఉచిత న్యాయ సలహా కేంద్రంగా ఉపయోగపడిందని మాజీ ఎంఎల్ఎ రాజగోపాల్ మంత్రికి వివరించారు. మహిళలకు కేంద్రం కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంగా ఉపయోగపడుతోందని చెప్పారు. ఈ భవనం ఆధునికీకరణకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి చెప్పారు. కార్యక్రమంలో సమతా మహిళా విజ్ఞాన కేంద్రం తరపున ఎస్.జయప్రభ, దొండపాటి రోజామణి, సిఐటియు పట్టణ కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్, నేతలు యర్రా అజయ్‌కుమార్, చల్లా సోమేశ్వరరావు, పురుషోత్తం, తిరుమాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులను వంచించిన కూటమి ప్రభుత్వం

కలెక్టరేట్ వద్ద ధర్నాలో వైసిపి జిల్లా అధ్యక్షులు ప్రసాద్‌రాజు


ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రాజు

ప్రజాశక్తి - భీమవరం

రైతులకు లేనిపోని హామీలిచ్చి, వాటిని అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం వంచించిందని వైసిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్‌రాజు అన్నారు. స్థానిక కలెక్టరేట్ వద్ద సోమవారం వైసిపి ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డికి వైసిపి జిల్లా బృందం రైతాంగ సమస్యలను విన్నవించి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రసాద్‌రాజు మాట్లాడుతూ ప్రస్తుతం రైతుభరోసా కేంద్రాలను తెరిచే పరిస్థితి లేదని, ఎరువులు పురుగులు మందులు కూడా లేకుండా చేశారని చెప్పారు. యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కష్టపడి పండించిన ధాన్యానికి డబ్బులు ఇవ్వడానికి నాలుగు నెలలు పట్టిందని విమర్శించారు. భూసార పరీక్షలు, ఆక్వాకు సంబంధించిన పరీక్షలు సైతం చేయట్లేదని అన్నారు. ఆక్వా రైతులు ఒడిదుడుకుల మధ్య సాగు చేస్తున్నారని, వారిని ఆదుకోవాల్సిందిపోయి మరింత నష్టాల్లోకి నెట్టే విధంగా చర్యలు ఉండటం సరైంది కాదన్నారు. వైసిపి పార్లమెంటు పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ముఖ్యంగా రైతుల పరిస్థితి మరింత దారుణంగా తయారైందని అన్నారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ పోలవరం బనకచర్ల ప్రాజెక్టుల కోసం మాట్లాడటం తప్ప రైతులకు సాగునీరు అందుతుందో, లేదో తెలియని పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని విమర్శించారు. జిల్లాలో సాగునీరందక నారుమడులు దెబ్బతింటున్నాయని, తిరిగి మళ్లీ నారుమడులు వేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కౌరు శ్రీనివాస్, నేతలు చిన్నమిల్లి వెంకటరాయుడు, పివిఎల్.నర్సింహరాజు, గూడూరి ఉమాబాల , డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల తాతాజీ, రాష్ట్ర, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు అనుబంధ విభాగ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యాశాఖ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామ్యవాదులకు అనుమతి లేదనడం సిగ్గుచేటు

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గణేష్

ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

ప్రజాశక్తి - భీమవరం

పాఠశాలలకు విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు వెళ్లేందుకు అనుమతి లేదని విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి.గణేష్ డిమాండ్ చేశారు. భీమవరం ప్రకాశం చౌక్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోకి మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా ఎవరినీ అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను, ప్రజాస్వామిక హక్కులను హరించేలా ఉన్నాయన్నారు. ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు బయటకి రాకుండా, విద్యార్థుల నోరు నొక్కే ప్రయత్నమేనని అర్థమవుతుందన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘాలతో సంప్రదింపులు జరిపిన విషయం గుర్తు లేదా అని ప్రశ్నించారు. రాజకీయాలకు తావివ్వొద్దని చెబుతున్న విద్యాశాఖ మెగా పిటిఎం పేరుతో చేసేందేమిటని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉత్తర్వులు వెనక్కి తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నేతలు ఎస్.లక్ష్మణ్, బి.సింధు, సాయికృష్ణ, హేమంత్, భాగ్యలక్ష్మి, శ్రావణి పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లో ఆన్‌లైన్ పనులు చేయలేం

విస్సాకోడేరు ప్రాజెక్టు కార్యాలయానికి సెల్‌ఫోన్లు వెనక్కి ఇచ్చేసిన అంగన్‌వాడీలు

భీమవరం : సెల్‌ఫోన్లు అందజేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - భీమవరం

రకరకాల యాప్‌లు, ఫొటోలు, రిపోర్టుల పేరుతో పడిన ఇబ్బందులకు అంగన్వాడీలు స్వస్తి పలికారు. గత కొన్నేళ్లుగా మానసికంగా కుంగిపోయి, అనారోగ్యాల పాలైన, కొంతమంది మరణించి, అనేక ఇబ్బందుల నడుమ అంగన్వాడీలు ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లు ప్రభుత్వానికి అందజేయాలనే నిర్ణయాన్ని రాష్ట్ర యూనియన్ తీసుకోవడంతో సోమవారం విస్సాకోడేరు ప్రాజెక్టు కార్యాలయంలో సెల్‌ఫోన్లు అంగన్వాడీలు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నాయకురాలు మహాలక్ష్మి మాట్లాడుతూ సిగ్నల్స్ లేక ఫోన్లు పనిచేయక పడిన ఇబ్బందులను అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు తెలియజేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో మరింత ఉద్యమిస్తామన్నారు. సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలియజేసి మాట్లాడారు. ఆన్‌లైన్ సేవలతో, విజిట్లతో మగ్గిపోతున్న అంగన్వాడీలు మరో పోరాటానికి సిద్ధపడడం సముచితంగానే ఉందన్నారు. అమ్మఒడి విషయంలో అంగన్వాడీలు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వేతనాలు పెరగకుండా, సంక్షేమ పథకాలు అందకుండా పని ఒత్తిడితో రోగాల పాలవుతున్న అంగన్వాడీలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు నాగరత్నం, దుర్గ, లక్ష్మి, నిర్మల, మాధవి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

మొగల్తూరు: ప్రభుత్వం అందించిన నాసిరకం ఫోన్లతో అంగన్వాడీలు తీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ అన్నారు. మొగల్తూరులోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సోమవారం సాయంత్రం మొరాయిస్తున్న ఫోన్లతో అంగన్వాడీలు ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫైవ్ జి ఫోన్ అందిస్తామని చెప్పి మూడు నెలల దాటినా ఇప్పటివరకు ఇవ్వక పోవడం దారుణం అన్నారు. గతంలో ఇచ్చిన ఫోన్‌లో ప్రభుత్వం ద్వారా వేసిన రెండు యాప్‌లు పనిచేయకపోవడం, నెట్ సహకరించకపోవడంతో అంగన్వాడీలు, గర్భిణులు, బాలింతలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫేస్ యాప్, ఒటిపిలతో లబ్ధిదారులతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని అంగన్వాడీ ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలు అందించిన ఫోన్లను ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బందికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు జి.పెద్దింట్లు, జి.రాజేశ్వరి, ఎస్.సారమ్మ, ఎం.గంగాభవానీ, పి.రంగనాయకమ్మ, వై.పార్వతి అంగన్వాడీలు పాల్గొన్నారు.

పెనుమంట్ర: నిరంతరం స్మార్ట్ ఫోన్‌లోని యాప్‌లతో కుస్తీ పట్టి విసిగిపోయిన పెనుమంట్ర ఐసిడిఎస్ పరిధిలోని ఆచంట, పెనుగొండ, పెనుమంట్ర మండలాలకు చెందిన అంగన్వాడీలు సుమారు వంద మంది స్థానిక కార్యాలయాన్ని ముట్టడించారు. సోమవారం మధ్యాహ్నం జరిగిన ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి కోడి శ్రీనివాస ప్రసాద్, అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యకర్తల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కానూరి తులసి, రాజ్య లక్ష్మి నాయకత్వం వహించారు. వారు వచ్చిన సమయంలో కార్యాలయంలో అధికారులు ఎవ్వరూ లేరు. ఉన్న ముగ్గురు సిబ్బంది తాము కాంట్రాక్టు ఉద్యోగులమని స్మార్ట్ ఫోన్స్ తీసుకోవడానికి నిరాకరించారు. చేసేది లేక వారు స్మార్ట్ ఫోన్లను ఐసిడిఎస్ కార్యాలయంలోని ఒక గదిలో ఉంచి వెనుదిరిగారు. ఈ కార్యక్రమంపై మూడు రోజుల క్రితం అధికారులకు వినతిపత్రం ఇచ్చినా, ఈ రోజు అధికారులు లేకపోవడం దారుణమని అంగన్వాడీ సంఘం ప్రతినిధులు వాపోయారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ఇన్‌ఛార్జి కలెక్టర్‌కు ఎపిడబ్ల్యూజెఎఫ్ నేతల వినతి

జెసికి వినతిపత్రం అందజేస్తున్న ఎపిడబ్ల్యూజెఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - భీమవరం

ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుండా రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం జర్నలిస్టుల డిమాండ్స్ డేను పురస్కరించుకుని ఇన్‌ఛార్జి కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉన్నాయన్నారు. జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామన్న ప్రభుత్వ హామీలు నీటిపై రాతలుగా మిగిలిపోయాయన్నారు. తక్షణమే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో అంతపురం నాని, ఉండ్రు నరేష్, మోహన్‌రావు, గొట్టేటి శ్రీనివాస్, నెల్సన్, ఎస్.బాలాజీ, మల్లుల జయకృష్ణ, దొంగ సత్తిబాబు, అంజిబాబు, సుబ్బరాజు, సూర్య దుర్గారావు, సత్తి బాబు, భయ్యా పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ భీమవరం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - భీమవరం

ఎస్ఎఫ్ఐ భీమవరం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ అధ్యక్షుడు బి.గణేష్ అన్నారు. స్థానిక కార్యాలయంలో భీమవరం కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ భీమవరం పట్టణ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా పి.సాయికృష్ణ, ఎస్.లక్ష్మణరావు, పట్టణ ఉపాధ్యక్షులుగా శ్రావణి, సాయి, సహాయ కార్యదర్శులుగా బి.సింధు, లోకేష్, పట్టణ కమిటీ సభ్యులుగా భాగ్యలక్ష్మి, సంతోష్, హేమంత్, కీర్తి, వైశాలి, ప్రశాంతి, నాగేంద్ర, యువ తేజతో పాటు 17 మంది సభ్యులతో నూతన కమిటీ ఎన్నికయ్యారు. లక్ష్మణ్, సాయికృష్ణ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి పట్టణ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. గణేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలన్నారు. విద్యా దీవెన, వసతి దీవెన, రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలన్నారు. డిగ్రీ హానర్స్ విధానాన్ని రద్దు చేయాలని తదితర సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధి, సంక్షేమంలో పోటీ పడాలి : మంత్రి

ప్రజాశక్తి - పాలకొల్లు

నియోజకవర్గంలో గత వైసిపి ఐదేళ్ల పాలనలో అభివృద్ధిపై ఆ పార్టీ నాయకులు దృష్టి పెట్టలేదని జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన పాలకొల్లులో నిర్మిస్తున్న ముస్లిం షాది ఖానా, టిడ్కో ప్రాంతంలో వంతెన, బస్ షెల్టర్, మూడో వార్డులో కమ్యూనిటీ హాల్, బ్రాడీపేటలో తూర్పుకాపుల కళ్యాణ మండపం పనులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమంలో పోటీ పడాలే గాని ఎటువంటి కక్షలు, వేధింపులు, అరాచకాలకు పాల్పడకూడదన్నారు. పాలకొల్లు నియోజకవర్గ చరిత్రలో ఎంఎల్ఎ, ఎంఎల్‌సిలపై దాడులు చేసిన విష సంస్కృతి వైసిపి వారిదే అన్నారు. ముఖ్యంగా రాజకీయ ముసుగులో యువత జీవితాలను నాశనం చేసే క్రికెట్ బెట్టింగులను ప్రోత్సహించిన చరిత్ర ఉందన్నారు. పాలకొల్లు నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యమన్నారు. మున్సిపల్ కమిషనర్ విజయ్ సారథి, టిడిపి రాష్ట్ర సెక్రటరీ బాబు, కర్నేన గౌరు నాయుడు, మహమ్మద్ జానీ, పట్టణ అధ్యక్షులు జివి, మహమ్మద్ జానీ, ధనాని సూర్యప్రకాష్, పొట్నూరి శ్రీనివాస్, రాము పాల్గొన్నారు.

పది మందికి ఉపయోగపడే వారే శ్రీమంతులు

ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం: వందల కోట్లు ఉన్నవారు శ్రీమంతులు కాదని పది మందికి ఉపయోగపడే వారే నిజమైన శ్రీమంతులని ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. పెంటపాడు మండలం ముదునూరులో రైతు సేవా కేంద్రాన్ని ఎంఎల్ఎ ప్రారంభించారు. ఒ.హెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అదనపు గదుల నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని ఎదురు చూడకుండా స్వచ్ఛందంగా గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లిక్కర్ స్కామ్, ఇసుక దోపిడీతో ప్రజాధనాన్ని లూటీ చేసిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీ సహకారంతో ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో ముదునూరు సర్పంచి సత్తిరాజు, జనసేన పెంటపాడు అధ్యక్షులు పుల్లా బాబీ, శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ రవికుమార్, కూటమి పాల్గొన్నారు. ముందుగా కేంద్ర సహాయ మంత్రి మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

అన్నార్తుల ఆకలి తీర్చడమే లయన్స్ లక్ష్యం

ప్రజాశక్తి - గణపవరం

అన్నార్తుల ఆకలి తీర్చడమే లయన్స్ లక్ష్యమని లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వెల్లంకి నరేష్, కిలారి రవిబాబు అన్నారు. సోమవారం హీరో ఫోరమ్ వద్ద హంగర్ క్యాంపులో భాగంగా పేదలకు ఆహార పొట్లాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతో పాటు పేదవారికి ఆకలి తీర్చడానికి తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కెవిఎస్ఎన్.మూర్తి పాల్గొన్నారు.

గురుకులంలో మెరిట్, రోస్టర్ ఆధారంగా ప్రవేశాలు

నరసాపురం: ఎలిజి.చర్చిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5, 10వ తరగతి, జూనియర్ ఇంటర్లో కొన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డిసిఒ ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు నేరుగా పాఠశాల ప్రిన్సిపల్‌ను సంప్రదించి, మెరిట్, రోస్టర్ ఆధారంగా ప్రవేశం పొందొచ్చని మరింత సమాచారం కోసం 9963250626 సంప్రదించాలని ఆమె సూచించారు.

విద్యార్థులకు క్రీడా కిట్లు అందజేత

పాలకోడేరు: చదువుకున్న పాఠశాలను మరచిపోకుండా ఆ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహించే విధంగా స్పోర్ట్స్ డ్రెస్సులు, వాలీబాల్స్ అందించడం అభినందనీయమని గొల్లకోడేరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంతెన రవివర్మ అన్నారు. గొల్లలకోడేరు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు 1986-91లో చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.10 వేలు విలువ చేసే స్పోర్ట్స్ డ్రెస్సు, వాలీబాల్‌లు అందించే కార్యక్రమాన్ని సోమవారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరిన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ శంకర్, పూర్వ విద్యార్థులు ఎం.విజయప్రసాద్, పెరుమాళ్ల శ్రీనివాస్, ఇసుకపల్లి కృష్ణంరాజు, రేవులగడ్డ సుబ్బారావు టేకు శ్రీను పాల్గొన్నారు.

5న 'టీ తాగుతూ మాట్లాడుకుందాం'

వీరవాసరం: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెఆర్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలను తెలుసుకునేందుకు ఈ నెల 5న ఒక వినూత్న కార్యక్రమం టీ తాగుతూ మాట్లాడుకుందాం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు యాళ్ల మోహన్ సోమవారం తెలిపారు. ఆయన అధ్యక్షతన వీరవాసరంలో జరిగిన సమావేశంలో ఉద్యోగులతో సమీక్షించారు. భీమవరం పెన్షనర్స్ అసోసియేషన్ బిల్డింగ్, ఆకివీడు తహశీల్దార్, పాలకొల్లు ఎంపిడిఒ, తాడేపల్లిగూడెం కమర్షియల్ టాక్స్, నరసాపురం కమ్యూనిటీ, తణుకు కమర్షియల్ కార్యాలయాల వద్ద నిర్వహించేందుకు తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జకరయ్య, ఉమర్ ఆలిషా, రవిచంద్ర ప్రసాద్, మానస, పద్మని, నాగ భూషణం పాల్గొన్నారు.

ఎరువులు అందుబాటులో ఉంచాలి : ఎఒ

ఉండి: రైతులకు అవసరమైన యూరియా, పురుగుమందులు, ఎరువులు అందుబాటులో ఉంచి వారి వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని మండల వ్యవసాయ అధికారి నిమ్మల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల వ్యవసాయ కార్యాలయంలో ఎరువుల దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం యూరియా డిమాండ్‌కు తగ్గట్టు అందుబాటులో లేకపోవడంతో మొదటి విడతలో రైతులకు అవసరమైన యూరియాను అందజేసి మిగిలినది రెండో విడతలో అందజేయాలని సూచించారు. పురుగు మందులు, ఎరువులు డిమాండ్ మేరకు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండి, యండగండి, పెదపుల్లేరు రూరల్ బ్యాంక్ ప్రతినిధులు, మండలంలోని ఎరువుల దుకాణదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జింకుధాతు లోపాన్ని గుర్తించాలి

కాళ్ల+ వరినాట్లు పూర్తయిన పొలాల్లో జింకుధాతు లోపాన్ని గుర్తిస్తే వెంటనే చర్యలు చేపట్టాలని ఉండి కెవికె శాస్త్రవేత్తలు ఎన్.మల్లికార్జునరావు, శ్రీనివాసరావు, విందు ప్రవీణ సూచించారు. సోమవారం కోపల్లెలో ఉండి కెవికె శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వరి పొలాలను సందర్శించారు. శాస్త్రవేత్తలు అందచేసిన నూతన వరి రకం, యంటియు 1212 క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జరిగిన రైతుల సమావేశంలో వారు మాట్లాడారు. నూతన వరి రకం యంటియు 1212 కాల పరిమితి 140 రోజులని, మధ్యస్థ సన్నగింజ రకం, దిగుబడి 7000 టన్నుల వరకు వస్తుందని తెలిపారు. శాస్త్రవేత్తలు ఎన్.మల్లికార్జునరావు, శ్రీనివాసరావు, విందు ప్రవీణ, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

నరసాపురం+ నవరసాపురం శివారు ప్రాంతంలో సోమవారం పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసినట్లు నరసాపురం రూరల్ ఎస్ఐ టి.వెంకటసురేశ్ తెలిపారు. ఈ దాడిలో ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.18,300 నగదు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ పేర్కొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

తల్లిపాలతో ప్రయోజనాలు మెండు

ప్రజాశక్తి - కాళ్ల

తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము కేన్సర్, గర్భాశయ కేన్సర్ రాకుండా ఉంటుందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి.కృష్ణకుమారి అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్‌లో తహశీల్దార్, ఎంపిడిఒ, వివిధ శాఖల సమక్షంలో తల్లిపాల వారోత్సవాలను సోమవారం నిర్వహించారు. జువ్వలపాలెం సెక్టార్ సూపర్‌వైజర్ పి.తులసి మాట్లాడుతూ పుట్టిన అర గంటలోపే బిడ్డకు తల్లి ముర్రుపాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.స్వాతి, తహశీల్దార్ సుందర్‌సింగ్, అధికారులు పాల్గొన్నారు.

పాలకోడేరు: బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ముఖ్యంగా తల్లులు రొమ్ము కేన్సర్‌కు గురికాకుండా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పార్వతి, సూర్యకుమారి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పాలకోడేరు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు పార్వతి, సూర్యకుమారి మాట్లాడుతూ కాన్పునకు కాన్పునకు మధ్య దూరం పాటిస్తే ఉపయోగకరమన్నారు. అనంతరం తల్లులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అలాగే స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో డిప్యూటీ ఎంపిడిఒ

కాళ్లలో తల్లిపాల వారోత్సవాల నిర్వహణ

నాగేంద్రప్రసాద్, సూరింటెండెంట్ శ్రీనివాసరాజు తల్లిపాల ప్రాముఖ్యత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ టీచర్లు విమల, రమణ, శాంతకుమారి, జ్యోతి, అనంతలక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.

నరసాపురం : తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమని ఆర్‌డిఒ దాసిరాజు అన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల రక్షణగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఊర్మిళ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఆకివీడు : తల్లిపాల ప్రాధాన్యతను నిరక్షరాశ్యులకు అర్థమయ్యే విధంగా వివరించి చెప్పాలని ఐసిడిఎస్ సిబ్బందికి తహశీల్దార్ నందూరి వెంకటేశ్వరరావు సూచించారు. స్థానిక మీ కోసంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతపై వాల్ పోస్టర్లను తహశీల్దార్ వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ పిఒ వాణి రత్నం, ఎంఇఒ డిప్యూటీ ఎంపిడిఒ, వెటర్నరీ అధికారి సంయుక్తంగా ఆవిష్కరించారు.

పెనుమంట్ర : తల్లిపాలు బిడ్డకు ఆరోగ్య కరమని తహశీల్దార్ వై.రవికుమార్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బిడ్డ పుట్టిన అరగంటలోపు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలన్నారు. సిడిపిఒ ఎ.కృష్ణకుమారి, ఎంపిడిఒ ఎంఎస్ ప్రభాకరరావు, డిప్యూటీ తహశీల్దార్ ఏలియమ్మ పాల్గొన్నారు.

గణపవరం : తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రతి బస్టాండులో అమ్మకు గౌరవం కలిగే విధంగా చంటి పిల్లలకు పాలిచ్చే గదులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఐసిడిఎస్ అంగన్వాడీ గణపవరం సెక్టార్ సూపర్‌వైజర్ జెబిబి.విజయలక్ష్మి తెలిపారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బస్టాండ్‌లో చంటి పిల్లలకు పాలిచ్చే గదులు ఉన్నవీ లేనివీ పరిశీలించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీరు ఇప్పించండి మహాప్రభో

తహశీల్దార్‌కు వినతి అందజేస్తున్న మహిళలు

మీ కోసంలో సిపిఎం, జవహర్ పేట మహిళల ఫిర్యాదు

ప్రజాశక్తి - ఆకివీడు

స్థానిక నగర పంచాయతీ 14వ వార్డు జవహర్‌పేటలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో మహిళలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎండిఒ కార్యాలయం వద్ద జరిగిన మీకోసం కార్యక్రమంలో వినతి అందజేసి నిరసన తెలిపారు. అనంతరం నగర పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎండిఒ కార్యాలయం వద్ద జరిగిన నిరసనలో తహశీల్దార్ ఎన్.వెంకటేశ్వరరావుకు మహిళలు తమ సమస్యను విన్నవించారు. 14వ వార్డు జవహర్ పేటలో అన్ని వీధుల్లో తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన తహశీల్దార్ నగర పంచాయతీ అధికారులతో మాట్లాడారు. వెంటనే అధికారులు వెళ్లి పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు డోకల రవితేజ, బివి.వర్మ, ఎస్.ఉదయ్ కుమారి మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగానే స్థానిక సిబ్బంది కొంతమంది వ్యక్తుల ఆదేశాల మేరకు 14వ వార్డుకు సరఫరా చేయాల్సిన మంచి నీటి ట్యాంకర్‌ను వేరే ప్రాంతానికి తరలిస్తున్నారని తెలిపారు. 14వ వార్డు నివాసులకు రెండు పూటలా నీరు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జివి.లావణ్య, యర్రా కృష్ణవేణి, ఎస్.సూరిబాబు, ఎస్‌కె.బాజీ, మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎస్‌సిఐఎం విద్యార్థులు

ప్రజాశక్తి - తణుకు

శ్రీ చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అండర్ 16 బాలికల విభాగంలో ఎం.నాగలక్ష్మి లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానం, జి.తేజారత్నం 600 మీటర్ల రన్నింగ్‌లో ప్రథమస్థానం, బి. దివ్య శ్రీలక్ష్మి హైజంప్‌లో ద్వితీయ స్థానం సాధించి ఈనెల 9 నుండి 11 వరకూ బాపట్ల జిల్లా చీరాలలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.ఫణిశ్రీ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సంకు సూర్యనారాయణను టిడిపి తణుకు మండల అధ్యక్షులు ఆత్మకూరి రామకృష్ణ, జనసేన నాయకులు జానా శ్రీనివాసు, గ్రామ సర్పంచి జానా వెంకటలక్ష్మి, ఉప సర్పంచి నగేష్ గ్రామస్తులు అభినందించారు.

లయన్స్ క్లబ్ కమిటీ ఏర్పాటు

మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పోలిశెట్టి సత్యనారాయణ

ప్రజాశక్తి - వీరవాసరం

సంపాదించిన దాంట్లో కొంత ప్రజా సేవకు వినియోగించడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కటి వేదికని వీరవాసరం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పోలిశెట్టి సత్యనారాయణ (దాసు) అన్నారు. లయన్స్ క్లబ్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం సోమవారం వీరవాసరం శ్రీసత్యవతి కన్వెన్షన్‌లో నిర్వహించారు. ప్రెసిడెంట్‌గా పోలిశెట్టి సత్యనారాయణ (దాసు), కార్యదర్శిగా డి.పుల్లారావు, ట్రెజరరీగా గొలగాని సత్యనారాయణ, సర్వీస్ ఛైర్ పర్సన్‌గా దాసరి మాణిక్యాలరావు, వైస్ ప్రెసిడెంట్లుగా భోగిరెడ్డి శ్రీనివాసరావు, మతల కాశీలతో పాటు బోర్డు డైరక్టర్లుగా, మెంబర్లుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ మాటలతో కాదు చేతలతో సమాజసేవ చేసి చూపిస్తానన్నారు. అనంతరం గత సంవత్సరం మండలంలో పదిలో ప్రథమ స్థానం పొందిన పదిహేను మందికి, ద్వితీయ స్థానాలు పొందిన ఏడుగురికి రూ.రెండు వేలు, రూ.పదిహేను వందల చొప్పున నగదుతో పాటు ఇతర ఉపకరణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి వంకా రవీంద్ర, మాజీ ఎంఎల్ఎ సిహెచ్.సత్యనారాయణ, జిల్లా గవర్నర్ ఎన్‌వివిఎస్.పాపారావు నాయుడు, పాలకొల్లు, భీమవరం లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గడువులోగా అర్జీలు పరిష్కరించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - నరసాపురం

పిజిఆర్ఎస్‌లో అర్జీదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆర్‌డిఒ దాసిరాజు ఆదేశించారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వ్యవస్థ కార్యక్రమంలో నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో 53 ఫిర్యాదులు అర్జీదారుల నుంచి స్వీకరించడం జరిగిందని ఆర్‌డిఒ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మొగల్తూరు : మొగల్తూరులో రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెండు వినతులు వచ్చాయని తహశీల్దార్ కె.రాజకిషోర్ తెలిపారు. హద్దులు నిర్ణయించాలని కోరుతూ ఒకటి, తమ భూమికి రీసర్వే నిర్వహించాలని కోరుతూ ఒక వినతి అందాయని తహశీల్దార్ తెలిపారు. ఎంపిడిఒ సిహెచ్ త్రిశూలపాణి, అధికారులు ఉన్నారు.

ఘనంగా కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ పుట్టినరోజు

ప్రధాని మోడీతో పాటు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు

ప్రజాశక్తి - భీమవరం

కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పుట్టినరోజు వేడుకలు భీమవరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జెపి నడ్డా, అశ్విని వైష్ణవ్, కుమారస్వామి, గజేంద్ర సింగ్ షెకావత్, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, కిషన్ రెడ్డి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషన్ రాజు, బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంఎల్‌సి సోము వీర్రాజు, ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పుట్టినరోజు సందర్భంగా కేవస్ రాజు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం, ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ప్రారంభించగా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు రక్తదానం చేశారు.

నరసాపురం: కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మకు సోమవారం నరసాపురం కూటమి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భీమవరం వెళ్లి అయనకు స్వయంగా బొకేలు అందించారు. ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, వలవల నాని, పోలిశెట్టి నళిని, మైలా వసంతరావు, కోటిపల్లి వెంకటేశ్వరావు పాల్గొన్నారు. నవరసపురం ఎస్‌టి కాలనీలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.

ఘనంగా అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవం

ప్రజాశక్తి - పాలకొల్లు

స్థానిక ఛాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం ఘనంగా అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కోటక్ మహేంద్ర బ్యాంక్ పాలకొల్లు బ్రాంచి మేనేజర్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు గ్లోబలైజేషన్ మార్కెట్లో వాణిజ్య, మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ప్రపంచమే హద్దుగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిగి ఉన్నాయని చెప్పారు. నేడు ప్రపంచ వాణిజ్య రంగంలో లాజిస్టిక్స్, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, హాస్పిటల్స్, టూరిజం వస్తు సేవల రంగాల్లో సాంకేతికతతో కూడిన ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కళాశాల సెక్రటరీ కెవి సీతారామరాజు, ప్రిన్సిపాల్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడారు. అనంతరం కళాశాల విద్యార్థులకు నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వ్యాసరచన, క్విజ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కళాశాల యాజమాన్యం ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాయి శ్రీనివాస్‌ను సత్కరించారు. కళాశాల సెక్రటరీ కెవి.సీతారామరాజు, అకడమిక్ అడ్వయిజర్ ఎబిఎస్.మూర్తి, గవర్నమెంట్ బాడీ మెంబర్ నాళం శ్రీనివాస గుప్తా పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

గణపవరం: గణపవరం రెండో సచివాలయం పరిధిలోని ఎస్‌సి బాలుర హాస్టల్ విద్యార్థులకు సోమవారం స్థానిక పిహెచ్‌సి వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ప్రతి నెలా మొదటి శనివారం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తామన్నారు. విద్యార్థులు ఎవరికైనా జ్వరం తలపోటు వస్తే వెంటనే వార్డెన్‌కు చెప్పాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ జాలాది విల్సన్‌బాబు, ఎంఎల్‌హెచ్ పి.నున్న పాప, జయమ్మ, ఎఎన్ఎం ఎంఎన్‌వి.లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

'జాతీయవాదం రాజ్యాంగ విలువలకు విరుద్ధం'

ప్రజాశక్తి - తణుకు

మెజార్టీ మత జాతీయవాదం రాజ్యాంగ విలువలకు విరుద్ధమైందని ప్రముఖ చరిత్రకారులు కొప్పర్తి వెంకటరమణమూర్తి అన్నారు. సోమవారం స్థానిక రోటరీ క్లబ్ ఆడిటోరియంలో రాజ్యాంగ ప్రచార వేదిక ఆధ్వర్యంలో ప్రచార వేదిక కన్వీనర్ డివివిఎస్ వర్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొప్పర్తి వెంకట రమణమూర్తి పాల్గొని సాంస్కృతిక జాతీయవాదం-రాజ్యాంగ విలువలు అనే అంశంపై మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ చెందిన భారత ప్రాదేశిక జాతీయవాదానికి, మెజారిటీ మతానికి మాత్రమే పరిమితమైన జాతీయవాదాల మధ్య సంఘర్షణ జరుగుతోందని, ఈ మత జాతీయవాదం రాజ్యాంగ విలువలకు విరుద్ధమైందని అన్నారు. భారత రాజ్యాంగం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరికీ సమానంగా ప్రజాస్వామ్య హక్కులను కల్పించిందని, దేశ ప్రజలు ఒక జాతిగా రూపొందడానికి ప్రాతిపదికను ఇచ్చిందని, మెజార్టీ మత జాతీయవాదం కేవలం అధికారం కోసం ప్రజలను విభజించి చేసే విద్వేష రాజకీయ ప్రజా స్వామ్యానికి గొడ్డలిపెట్టు అవుతుందన్నారు. చరిత్ర-జాతీయత-సాంస్కృతిక ఆధిక్యం అంశాలపై సంభాషణ పేరుతో ప్రచురించిన తన పుస్తకాన్ని ఎప్పుడు ఎడతెగక పారు ఏరు డివివిఎస్ వర్మ కి అంకితం ఇచ్చానని తాను వివిధ అంశాలపై తీసుకున్న మలుపులకు ఆయనే మార్గదర్శిగా ఉన్నారన్నారు. ఆ పుస్తక కాపీని అందించారు. డా.రమేష్ చంద్రబాబు, సామజిక న్యాయ పోరాట సమితి వ్యవస్థాపకులు పేరూరి మురళీకుమార్, ముస్లిం జెఎసి నాయకులు నూర్ అహ్మద్‌రహ్మాన్, ఆకుల వెంకటేశ్వరరావు, వి.వెంకటరాజు, హుస్సేన్‌అహ్మద్, సంకు మనోరమ పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE 1st. ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A.243/2024 in E.P. 174/2005 in O.S. 79/1975

Between:
Smt. Vuppala Lakshmi Devi (Died) & another ..Petitioner/Dhr
And:
J.S.M.Prasad (Died) & others . . . Respondents/Jdrs

E.A. NOTICE (SEC.5 OF LIMITATION ACT)

R-3: Kasi Visweswara Rao, S/o. Seshayya, College Principal Vuyyuru, W.G.Dist.
R-8: Kuna Suryanarayana, S/o. Apparao R/at. Tanuku, W.G.Dist.

Whereas the above decree holder has instituted the above E.A.243/24 under Sec. 5 of Limitation Act to condene delay of 1739 days to setaside the above E.P.174/05. The said E.A.174/05. The E.A.243/24 stands posted to **20-8-2025** in the above Court.

You are hereby summoned to appear in the above Court in persen or by a pleader on **20-08-2025 at 10.30 A.M.** to answer the same failing which the E.A.243/24 will be decided in your absence and disposed exparte.

DATE OF HEARING: 20-08-2025
Y.SUJATHA
P.MURALI GOPAL
Advocates, D.No. 49-19-20,
Lalitha Nagar, Visakhapatnam.

IN THE HONOURABLE COURT OF THE 1st. ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A.263/2024 in E.P. 174/2005 in O.S. 79/1975

Between:
Smt. Vuppala Lakshmi Devi (Died) & another ... Petitioner/Dhr
And:
J.S.M.Prasad (Died) & others . . . Respondents/Jdrs

E.A. NOTICE IN ORDER 22. R.9 OF C.P.C

R-3: Kasi Visweswara Rao, S/o. Seshayya, College Principal Vuyyuru, W.G.Dist.
R-8: Kuna Suryanarayana, S/o. Apparao R/at. Tanuku, W.G.Dist.

Whereas the above decree holder has instituted the above E.A.263/24 under 0.22.R.9 of CPC to setaside the order of abatement came in to existence by 28-8-11 for non filling of application under O.22 R.3 C.P.C. to add him as the 2nd DHr in the above E.P.174/05. The said E.A.263/24 stands posted to **20-8-2025** in the above Court.

You are hereby summoned to appear in the above Court in persen or by a pleader on **20-08-2025 at 10.30 A.M.** to answer the same failing which the E.A.263/24 will be decided in your absence and disposed exparte.

DATE OF HEARING: 20-08-2025
Y.SUJATHA
P.MURALI GOPAL
Advocates, D.No. 49-19-20,
Lalitha Nagar, Visakhapatnam.

IN THE HONOURABLE COURT OF THE 1st. ADDL.SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A.262/2024 in E.P. 174/2005 in O.S. 79/1975

Between:
Smt. Vuppala Lakshmi Devi (Died) & another ..Petitioner/Dhr
And:
J.S.M.Prasad (Died) & others . . . Respondents/Jdrs

E.A. NOTICE IN ORDER 21. R.106 OF C.P.C

R-3: Kasi Visweswara Rao, S/o. Seshayya, College Principal Vuyyuru, W.G.Dist.
R-5: Kuna Suryanarayana, S/o. Apparao R/at. Tanuku, W.G.Dist.

Whereas the above decree holder has instituted the above E.A.262/24 under 0.21.R.106 of CPC to setaside the dismissal/default order dated **08-02-2019** in the above E.P.174/05. The said E.A.262/24 stands posted to **20-8-2025** in the above Court.

You are hereby summoned to appear in the above Court in persen or by a pleader on **20-08-2025 at 10.30 A.M.** to answer the same failing which the E.A.262/24 will be decided in your absence and disposed exparte.

DATE OF HEARING: 20-08-2025
Y.SUJATHA
P.MURALI GOPAL
Advocates, D.No. 49-19-20,
Lalitha Nagar, Visakhapatnam.

నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం బార్ అసోసియేషన్ ఎన్నికలకు సోమవారం నామినేషన్ల స్వీకరణ మొదలైంది. ఎన్నికల అధికారి నల్లిమిల్లి జోసఫ్ బరిలో నిలిచిన అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించారు. అధ్యక్షులకు గన్నాబత్తుల వల్లభరావు, బూసి విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా వైఎస్ ఫణికర్, వి.నాగేంద్రరావు, జనరల్ కార్యదర్శిగా వెన్నా సూర్యప్రకాశరావు, ట్రెజరర్‌గా పూరేళ్ల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా సోడదాసి శ్రీధర్, నక్కా ఆనంద్‌బాబు నామినేషన్లు వేశారు. కౌన్సిల్ సభ్యులకు లేడీ రిప్రజంటేటివ్‌గా గోపిరెడ్డి మణి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా తంగెళ్ల వెంకటేశ్వర రావు, కొల్లా బత్తుల చంద్రశేఖర్, కొప్పర్తి వెంకట కృష్ణమూర్తి నామినేషన్లు వేశారు.

మహారాజశ్రీ 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), ఏలూరు వారి కోర్టులో
ఒ.ఎస్.నెం.518/2023

మధ్య :
శ్రీమతి గాడు వెంకట పద్మావతి ...వాది
మరియు
శ్రీ కాళ్ళ వీర వెంకట సత్య ఆది వరప్రసాద్ అలియాస్ ప్రసాద్ ...ప్రతివాది

నోటీసు

ప్రతివాదినకు :
శ్రీ కాళ్ళ వీర వెంకట సత్య ఆది వరప్రసాద్ అలియాస్ ప్రసాద్, నివాసం : ఫ్లాట్ నెం.101, డోరునెం.8-7-4/1, శ్రీ వినాయక హైట్స్, ఆర్.టి.సి. డిపో వెనుక, కూర్మయ్య పేట, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు వారు నోటీసును ఈ పత్రిక ద్వారా ఆర్డరు వేసినారు. కాబట్టి సదరు దావా వాయిదా రోజున అనగా **ది.21-08-2025వ తేదీన ఉదయం గం.10.30 ని.లకు** పైకోర్టు వారి యెదుట స్వయంగా హాజరై మీకేవైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షములో పై నెంబరు దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

యం.జి.బి.మురళి
ఏలూరు, అడ్వకేట్, ఏలూరు.
తేది.01-08-2025 సెల్: 6281943636.

IN THE COURT OF THE Ist ADDITIONAL JUNIOR CIVIL JUDGE : BHIMAVARAM
E.A.No.41/2025 in E.P.No.37/2024

Between :
Raja Veera Venkata Satyanrayana ...Petitioner/DHr
And
Krovvidi Manindar ...Respondent/JDr

NAME AND ADDRESS OF THE REPONDENT:
Krovvidi Manindar, S/o.Late Kishore, D.No.9-54, Beside Post Office, Srungvruksham, Palakoderu Mandal, W.G.Dist. Cell: 9100143444.

పై పిటీషనరు మీపై తనఖా బాకీ రాబట్టుకొనుటకు. దాఖలు చేసిన పై పిటీషన్‌లో మీరు నోటీసులు తీసుకొనకుండా ఎవాయిడ్ చేసినందున, మీరు పై కోర్టు వారి ఎదుట **ది.25-8-2025వ సం॥రం తేదీన ఉదయం 10 గం॥ 30 ని॥లకు** హాజరు అయ్యి మీ వాదన తెలియజేసుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షంలో ఉత్తర్వులు జారి చేయబడునని తెలియజేయడమైనది.

Vundavalli Satyanarayana Murthy
B.Com., I.R.P.M., B.L.
Advocate for D.Hr
Bhimavaram Opp. D.N.R. College
Dt.4-8-2025 Bhimavaram - 1.

ప్రకటన
మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
SUCCESSION O.P.No.1/2025

Between :
1.వరదా కోటేశ్వరరావు
2.వరదా జగదీశ్వరి
3.సారా రాజ్యలక్ష్మి
4.వరదా లీలాపద్మ అనే వాసా లీలాపద్మ
(ది 1వ పిటిషనరు రిప్రజంటింగ్ 2 to 4వ రెస్పాండెంట్లు యొక్క G.P.A. Holder గా వ్యవహరించినందున G.P.A.No.35/2021 తేది.1-9-2021 వ్రాసియున్నారు.
...పిటిషనర్లు
Vs
Nil ...రెస్పాండెంట్లు

పై నెంబరు Succession O.P.No.1/2025 లో 1వ పిటిషనరు (లేటు) వరదా కోట శివరాజు గారి కుమారుడున్ను 2వ పిటిషనరు 1వ పిటిషనరు గారి తల్లి గారు యున్ను మూడు, నాలుగు పిటిషనర్లు 1వ పిటిషనరు యొక్క సోదరీమణిలైయున్నారు. (లేటు) వరదా కోట శివరాజుగారు ఎటువంటి వ్రాత ములకములు లేకుండా ది.15-7-2021 సం॥ తేదీన మరణించినారు. వారికి 1వ వారు, 2 to 4 పిటిషనర్లు వారసులమై యున్నాము. మాతరపు 1వ పిటిషనరు గార్ని ఏజెంటుగా నియమించి వారి పేరున జనరల్ పవర్ అటర్ని వ్రాయించి సదరు GPA లో పొందిపరచిన అంశలన్ని కొంత మంది చేబదుళ్లగాని, ప్రామిశరీ నోట్లు ద్వారా అప్పులు గాని కొంత మందికి రిజిస్ట్రేషను అస్వాధీన ధనఖా దస్తావేజు రీత్యా చేబదుళ్లగాని అప్పు దారి నుండి అప్పులు మా అందరి తరపున వసూలు చేయుటకున్ను పాలకొల్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) O.S.No.32/2024 లో వరదా కోట శివరాజు గారి వద్ద నుండి కడియల వెంకట సత్యసూర్యపేరేశం అనే పల్లాజి అప్పుగా తీసుకొన్న రెండు ప్రామిశరీ నోట్లు, ఒకటి ది.21-1-2021 రూ.1,25,000/- అక్షరాల ఒక లక్ష ఇరవై అయిదు వేల రూపాయిలు, రెండవది ది.6-3-2021 సం॥ తేది రూ.1,50,000/- అక్షరాల ఒక లక్షయాభై వేల రూపాయలు బాకీలు వసూలు చేయు నిమిత్తం ఈ G.P.A ప్రకారం వారసులుగా డిక్లేర్ చేసి Succession Certificate ఇప్పించమని కోరుచూ పిటిషనర్లు పైకోర్టులో Succession O.P.No.1/2025 అను నెంబరున పిటిషను దాఖలు చేసియున్నారు.

సదరు పిటిషనుపై ఎవరికి ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడల ది.18-8-2025 సం॥తేదీన ఉదయం 10.30 ని॥ల లగాయితు పైకోర్టు వారు ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలియ గోరుచున్నాము. లేనిఎడల శ్రీకోర్టు వారు మీ పరోక్షము నందు పై నెంబరు కేసులో తీర్పుచెప్పెదరు.

కోడూరి వెంకటేశ్వరరావు
నర్సాపురం అడ్వకేటు, నరసాపురం
ది.18-8-2025 సెల్: 9441750937